క్లుప్తంగా

ప్రజలకు ఉపయోగపడే పనుల ఎంపిక



మేదినరావుపాలెంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

దెందులూరు: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు, రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడే పనులను ఎంపిక చేశామని ఉపాధి హామీ పథకం దెందులూరు మండల ఏపీఓ దశరదరామ్‌జీ అన్నారు. గురువారం మేధినరావుపాలెంలో సర్పంచ్ మనుబోలు వెంకట కనకదుర్గరాజు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 100 రోజులు కచ్చితంగా ఉపాధి పనులు కల్పించడంతో పాటు పారదర్శకంగా పనుల కల్పన, ఉపాధి హామీ పథకం బాధ్యత అన్నారు.

ప్రజలకు మరింత చేరువలో సేవలు



ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పెదవేగి: ప్రజలకు మరింత చేరువలో ఉత్తమ సేవలందించడానికి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పెదవేగి ఎంపీడీఓ జి.రాజ్‌మనోజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనన్నకు చెబుదాం, స్పందన, పంచాయతీ డెవలప్మెంట్ ఇండెక్స్, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయడం, ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పూర్తిచేయడం, గడపగడపకి మన ప్రభుత్వం కింద మంజూరైన పనుల పురోగతి గురించి ఎంపీడీఓ సమీక్షించారు. కార్యక్రమంలో ఏఓ జాన్సన్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా మేరా మట్టి-మేరా దేశ్



నిడమర్రులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిడమర్రు: దేశ సమగ్రతకు దేశ ఔన్నత్యానికి నిదర్శనం మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమమని జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ అన్నారు. గురువారం నిడమర్రులో మేరా మట్టి- మేరా దేశ్ కార్యక్రమంలో భాగంలో అమృత కలశ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాత్రూరి ఉమామహేశ్వర రావు, తహసీల్దార్ రాంబాబు, ఎంఈఓ శేషు పాల్గొన్నారు.

దెందులూరులో..

దెందులూరు: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మేరా మట్టి-మేటా దేశ్ కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలంలో అన్ని పాఠశాలల నుంచి మట్టి సేకరించామని దెందులూరు మండల విద్యాశాఖాధికారిని అన్నమ్మ అన్నారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వీటిని శుక్రవారం సర్వశిక్షాభియాన్ అధికారులకు అందజేస్తామన్నారు.


నేత్రపర్వంగా సువర్చలా హనుమద్ కల్యాణం



స్వామి వారి కల్యాణం నిర్వహించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: ఆంజనేయస్వామి జన్మనక్షత్రం పూర్వాభాద్ర నక్షత్రం పర్వదినం కావడంతో జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో గురువారం సువర్చలా హనుమద్ కల్యాణం అర్చకులు, వేద పండితులు నేత్ర పర్వంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. స్వామి వారి మూలవిరాట్‌కి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పర్యవేక్షకులు కురగంటి రంగారావు పాల్గొన్నారు.

అంజన్న సేవలో ఆర్డీఓ



ఆర్డీఓ అద్దయ్యకు స్వామి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం ఆర్డీఓగా గురువారం బాధ్యతలు చేపట్టిన కె.అద్దయ్య గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి క్షేత్రాన్ని సందర్శించారు. స్వామివార్ని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకుడు కురగంటి రంగరావు ఆర్డీఓకు స్వామి వారి శేష వస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



పెదవేగి: అర్హులకు మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



పెదపాడు: కొత్తూరులో మాట్లాడుతున్న ఎంపీపీ బత్తుల రత్నకుమారి



ఉంగుటూరు: కైకరంలో ఆరోగ్య సురక్ష క్యాంపునకు హాజరైన ప్రజలు

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదవేగి: ప్రజల ఆరోగ్య పరిరక్షణ జగనన్న ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ అన్నారు. మండలంలోని కొండలరావుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచ్ పాలడుగు సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏపీ ఆయిల్‌ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్ర రావు, ఎంపీపీ తాతా రమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం కొఠారు రామచంద్రరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించి పూర్తి స్థాయి ఆరోగ్యాన్ని అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని తెలిపారు. ఎంపీపీ తాతా రమ్య మాట్లాడుతూ ఒక్క రుపాయి ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యం పేదల ముంగిటకు తీసుకువచ్చిన సీఎంకే దక్కిందని ఆమె అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ బృందం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లోని పౌష్టికాహార వంట పదార్థాలను ప్రజాప్రతినిధులు అధికారులు రుచి చూసి అభినందించారు. అనంతరం గత నెల రోజుల నుండి కష్టపడుతున్న డాక్టర్లు, మండలస్థాయి అధికారులను జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ సన్మానించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యానారాయణ, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ విజయబాబు, విజయరాయి సొసైటీ చైర్మన్ పాలడుగు పెదబాబు, తహసీల్దార్ ఎస్.నాగరాజు, ఎంపీడీఓ జి.రాజ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పెదపాడులో..

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. గురువారం పెదపాడు మండలంలోని కొత్తూరు గ్రామంలో జగగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్యసేవలు అందిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. క్యాంపు ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం వారికి పలు సూచనలు చేసారు. ఓపీ రిజిస్ట్రేషన్ చేస్తున్న విధానం, ఆరోగ్యపరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడిమి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డిప్యూటీ సీఈఓ ఎస్.నిర్మలజ్యోతి, ఎంఈఓలు సబ్బితి నర్సింహమూర్తి, డీవీ రమణ వెటర్నరీ డాక్టరు సంధ్య, నాయకులు కడిమి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: పేదలకు వచ్చే పెద్ద జబ్బులకు సైతం జగనన్న సురక్ష వైద్య శిబిరాలు దోహదపడుతున్నాయని జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి అన్నారు. గురువారం కై కరంలో జగన్నన సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్లు జ్యోతి కృష్ణ, కాంతికిరణ్, వర్మ వైద్య సేవలను అందించారు. ఈ శిబిరంలో 514 మంది చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పుప్పాల గోపి, తహసీల్దార్ వెంకటరమణ, ఈఓపీఆర్డీ షంషుద్దీన్, డీటీ బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

28న జంగారెడ్డిగూడెంలో భారీ బహిరంగ సభ

జంగారెడ్డిగూడెం: చింతలపూడి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నాటికి 200వ రోజుకు చేరుకుంటున్న నేపథ్యంలో జంగారెడ్డిగూడెం పట్టణంలో నిర్వహించే భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పిలుపునిచ్చారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28వ తేదీ శనివారం సాయంత్రం 3 గంటలకు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి గుడి నుంచి మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభమై స్థానిక గంగానమ్మ గుడి వద్ద వైఎస్సార్ విగ్రహం వరకు కొనసాగుతుందని చెప్పారు. అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తామని, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ అచ్చిరాజు, జిల్లా యూత్ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, నాయకులు బత్తిన చిన్న, వందపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల వద్ద ఈ-క్రాప్ జాబితా ప్రదర్శన



భీమడోలు: ఆర్‌బీకే వద్ద రైతులు జాబితాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి ఎస్‌పీవీ ఉషారాణి



దెందులూరు: సోమవరప్పాడులో పంట నమోదు జాబితాపై ప్రచారం చేస్తున్న దృశ్యం

భీమడోలు: మండలంలో సార్వా సీజన్‌లోని పంట నమోదు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో అర్హుల జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో గురువారం ప్రదర్శించారు. మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాల పరిధిలో 13436 ఏకరాల్లోని వరి పంటను 4852 మంది రైతులు సాగు చేస్తున్నారు. ఆర్‌బీకేల్లో వారి జాబితాలను ప్రదర్శించారు. ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహిస్తారు. ఈనెల 29 వరకూ అర్హులైన వారి పేర్ల నమోదు కాకుండా ఉంటే తమ అభ్యంతరాలు తెలియజేయాలన్నారు. పంట రకాలు, పంట విస్తీర్ణం, జలాధారంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని రైతులకు సూచించారు. అభ్యంతరాలను పరిష్కరించి నవంబర్ 1న తుది జాబితాను ఆర్‌బీకేల వద్ద ప్రదర్శిస్తారన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: ఈ-పంట నమోదు జాబితాను స్థానిక సచివాలయంలో గురువారం సర్పంచ్ బండారు సింధు ప్రదర్శించారు. ఈ జాబితా పారదర్శకంగా తయారైందని, ఇందులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే తెలియజేయాలని మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సందకరాం బాబు, ఎంపీడీఓ ప్రేమాన్విత, తల్లాప్రగడ శివరామ్ పాల్గొన్నారు.

దెందులూరులో..

దెందులూరు: మండలంలో అన్ని గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదు జాబితా ప్రదర్శించామని దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్‌బాబు అన్నారు. గురువారం సోమవరప్పాడు గ్రామంలో టాంటాం వేయించి రైతులకు జాబితా విషయం తెలియజేశారు. చల్లపల్లి, సోమవరప్పాడు, ఉప్పుగూడెం రైతులు సోమవరప్పాడులోని రైతుభరోసా కేంద్రానికి వెళ్లి పంట నమోదు రైతుల జాబితాను సరిచూసుకోవాలని ఆయన కోరారు.

విద్యాప్రమాణాల ఎదుగుదలపై సర్వే



భీమడోలులో మాట్లాడుతున్న ఎంఈవో-2 ఏ.భాస్కర్



ఉంగుటూరులో ఉపాధ్యాయిలకు శిక్షణ ఇస్తున్న ఎంఈఓ కె.శ్రీనివాసరావు

ఉంగుటూరు: రాష్ట్ర విద్యా ప్రమాణాలు పెంపొందించేందకు సర్వే కార్యక్రమం దోహదం పడుతుందని ఉంగుటూరు ఎంఈఓ శ్రీనివాసురావు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఉపాధ్యాయులకు స్టేట్ ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ -1 రవీంద్రభారతి తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో..

భీమడోలు: పాఠశాలల్లో నిర్వహించే రాష్ట్ర అసెస్‌మెంట్ సర్వే పరీక్షలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మండల విద్యాశాఖాధికారులు ఈదుపల్లి శ్రీనిసరావు, ఐనపర్తి భాస్కర్‌లు అన్నారు. స్థానిక ఎంఆర్సీలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్‌ఎంలకు అసెస్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, ఎండీఎం నిర్వహణ, పాఠశాల భద్రత, నాడు నేడు, విద్యా కార్యక్రమాల ప్రగతి తదితర అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 3, 6,9 తరగతులకు చెందిన 25 ప్రభుత్వ పాఠశాలల్లోని 1132 మంది బాలబాలికలకు నవంబర్ 3న విద్యా ప్రమాణాల మెరుగుకు పదును పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అసెస్‌మెంట్ సర్వే పరీక్ష జరుగుతుందన్నారు. విద్యా వ్యవస్థలోని బలాలు, బలహీనతలు, విద్యార్థుల అభ్యసనా విధానంలో ఉపాధ్యాయులు బోధనా పద్ధతుల్లో లోపాలను గుర్తిస్తామని చెప్పారు. ఎరెండో విడత నాడు-నేడు పథకంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలను అభివృద్ధి పర్చేందుకు రూ.2.28కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు.

గిరిజనుల విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు కృషి

ఐటీడీఏ పీఓ సూర్యతేజ



గోగుమిల్లి గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఐటీడీఏ పీఓ సూర్యతేజ

బుట్టాయగూడెం: మారుమూల అటవీప్రాంతంలో నివాసం ఉంటున్న కొండరెడ్డి గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం సూర్యతేజ అన్నారు. బుట్టాయగూడెం మండలంలోని అటవీప్రాంతంలోని మారుమూల ప్రాంతమైన గోగుమిల్లి గ్రామాన్ని బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతోన్న సేవలపై ఆరా తీశారు. గ్రామంలో డ్రాప్‌ఔట్ విద్యార్థుల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. డ్రాప్‌ఔట్ విద్యార్థులు ఉంటే వారిని తల్లిదండ్రులు తప్పనిసరిగా బడికి పంపించే విధంగా చూడాలని కోరారు. రేషన్ బియ్యం అందుతోందా ? పింఛను సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే నేరుగా తన వద్దకు వచ్చి సమస్యలను తెలియజేయాలని కోరారు. గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ అన్నివేళలా కృషి చేస్తోందని వివరించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకు' వినతులను పరిష్కరించాలి

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అధికారులను హెచ్చరించారు. ఏలూరు నగరంలోని 38, 34 డివిజన్లలోని సచివాలయం పరిధిలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై గురవారం ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు శ్రద్ధ వహించాలని నాని ఆదేశించారు. ఏదైనా సాంకేతిక లోపంతో పథకాలకు దూరమైతే వాటిని పరిష్కరించి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ రెండు డివిజన్లకు సంబంధించి పలు అభివృద్ధి పనులకు రూపొందించిన ప్రతిపాదనలు ఆమోదించామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుదీర్‌బాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు యర్రంశెట్టి సుమన్, నాయకులు తోట అప్పారావు, తోట శివ, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, సచివాలయ ఉద్యోగులు, నగరపాలక సంస్థ ఎంహెచ్‌ఓ డాక్టర్ మాలతి, తదితతరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడిగా తంబి

ఏలూరు రూరల్: ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ సభ్యుడిగా ఏలూరు మండలం జాలిపూడి ఎంపీటీసీ కాకర్ల తంబిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, కోటేశ్వరదుర్గాపురం వైఎస్సార్ సీపీ నాయకుడు వర్రీ నారాయణ తదితరులు ఆయనను అభినందించారు.

మోహిని అలంకారంలో శ్రీవారి దర్శనం

ద్వారకాతిరుమల క్షేత్రంలోని శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీహరి కళాతోరణ వేదికపై నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. స్వామివారు గురువారం ఉదయం సూర్యప్రభ, కల్యాణ వేడుక అనంతరం రాత్రి వెండి గరుడ వాహనాలపై క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు. కల్యాణ మహోత్సవానికి ముందు ఎదుర్కోలు ఉత్సవాన్ని నిత్య కల్యాణ మండపంలో ఉదయం అర్చకులు అట్టహాసంగా నిర్వహించారు. మోహినీ అలంకారంలో శ్రీవారు ఆలయ ముఖ మండపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

– ద్వారకాతిరుమల



సూర్యప్రభ వాహనంపై శ్రీవారు



మోహిని అలంకారంలో శ్రీవారు



ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



శ్రీవారికి పట్టు వస్త్రాలను తీసుకెళ్తున్న అనువంశిక ధర్మకర్త

డీఎల్‌పీఓ లక్ష్మికి సత్కారం



గోపన్నపాలెం సచివాలయంలో డీఎల్‌పీఓ లక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

దెందులూరు: డీఎల్‌పీఓగా పదోన్నతి పొందిన దెందులూరు ఎంపీడీఓ ఏవీపీవీ లక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు అన్నారు. గురువారం గోపన్నపాలెం సచివాలయంలో దెందులూరు ఎంపీడీఓగా పని చేస్తూ పదోన్నతి పొందిన లక్ష్మిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

జేసీబీ సీజ్

ఉంగుటూరు: మండలంలోని తాడిపూడి కాలువ గట్టు మీద కంకరను తవ్వుతున్న జేసీబీను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. బుధవారం రాత్రి ముందస్తు సమాచారం మేరకు ఏబ్లాక్ రెవెన్యూ ఫారెస్టు ప్రాంతానికి చేరుకుని జేసీబీను గుర్తించారు. అనంతరం జేసీబీ సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నామని తహసీల్దారు వెంకటరమణ తెలిపారు. ఆర్ఐ సత్యనారాయణ, నాచుగుంట వీఆర్ఓ పెద్దిరాజు, వెలిమిల్లి వీఆర్ఓ సురేష్ పాల్గొన్నారు.

గోమాతకు పూజలు



గోమాతకు పూజ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: దసరా ఉత్సవా ల్లో భాగంగా జంగారెడ్డిగూడెం పట్టణానికి ఉత్తరాన కొలువైయున్న శ్రీ చక్ర సహిత నూకాలమ్మమ్మ వారు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ కల్యాణ కళావేదిక వద్ద అర్చకులు గోమాతకు పూజలు చేశారు. ఈ నెల 28 సాయంత్రం ఆలయ యాగశాల వద్ద కళ్యాణార్థం 56వ చండీ హోమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఆలయ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ చైర్మన్ రాజాన సత్యనారాయణ పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనూకాంబిక సేవ బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారి శేషవస్త్రాల వేలం

జంగారెడ్డిగూడెంలోని గంగానమ్మవారి అలంకరణకు వినియోగించిన చీరలతో పాటు, భక్తులు సమర్పించి, పూజలో ఉంచిన చీరలను వేలం వేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శేష వస్త్రాలను కొనుగోలు చేశారు.

గాజుల అలంకరణలో గంగానమ్మ



గాజుల అలంకరణలో గంగానమ్మ

ద్వారకాతిరుమల: దసరా ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని స్థానిక తూర్పువీధిలోని గంగానమ్మ ఆలయం వద్ద గురువారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. తొలుత అమ్మవారి ఉత్సవ మూర్తిని గాజులతో అలంకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి పూజాధికాలు జరిపి, హారతులిచ్చారు. అలాగే నివేదనను సమర్పించారు. అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. వేలాది మంది భక్తులు అందులో పాల్గొని భక్తి ప్రపత్తులతో అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.